క్లుప్తంగా

రథోత్సవ ఏర్పాట్ల పరిశీలన

మాచర్ల: శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం జరగబోయే రథోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి ఆదివారం పరిశీలించారు. దేవాలయానికి చేరుకుని రథానికి సంబంధించి వేలాది మంది తరలివచ్చే సందర్భంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పై సమీక్షించారు. దేవాలయానికి చెందిన ట్రస్టు బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, ఈఓ ఐ సాంబయ్య ఆయన సమీక్షించి రథోత్సవానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు కావాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తీసుకోవాల్సిన చర్యల గురించి పురపాలక సంఘం అధికారులకు పురమాయించారు.

పట్టణ వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడిగా మందా సుధీర్

పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడిగా మందా సుధీర్‌ను నియమిస్తూ ఉత్తర్వులను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈనెల 14వ తేదీన జరిగే అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం మందా సుధీర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

ఘనంగా లక్ష్మీచెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు

మాచర్ల: పట్టణంలోని వేంచేసియున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయంలో ఆదివారం బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని, శ్రీదేవి భూదేవి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్టు బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఐ సాంబయ్య, ధర్మకర్త సుంకే శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి పట్టణంలో ఊరేగింపు జరిపారు. అర్చకులు శేషాచార్యులు, శ్రవణ్‌కుమార్, చెన్నకేశవాచార్యులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని జరిపి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాత్రి గరుడవాహనం పై స్వామి వారిని ఘనంగా ఊరేగించారు.

12 నుంచి నిరవధిక రిలే నిరాహార దీక్ష


పిడుగురాళ్ల: క్యూబ్ లిమిటెడ్ సంస్థ అన్న మాటన ప్రకారం పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డును ఏప్రిల్ 14 లోపు పూర్తి చేయనందున ఏప్రిల్ 12వ తేదీ నుంచి తుమ్మలచెరువు టోల్‌ప్లాజా వద్ద నిరవధిక రిలే నిరాహార దీక్ష చేస్తున్నట్లు పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమం గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కావాల్సిందిగా వారు సూచించారు.

నాటుకోళ్లను చంపిన దుండగులు



పిడుగురాళ్ల : పట్టణ శివారులోని కొండమోడు ప్రాంతంలో లక్ష్మీ అనే మహిళ నాటు కోళ్లను పెంచుకుంటుంది. నాటుకోళ్లు కూడా అమ్మకానికి వచ్చాయని కొండమోడు గ్రామంలో ప్రజలందరికి ప్రచారం చేశారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కొంత మంది కోళ్ల ఫారంలోకి ప్రవేశించి రూ. 2 లక్షల విలువ చేసే 700 నాటుకోళ్లను కర్రలతో కొట్టి చంపివెళ్లారు. కష్టపడి పెంచిన కోళ్లు అమ్మకానికి పెట్టి రూపాయి సంపాదించుకుందాం అనే లోపే ఒక్కసారిగా ఈ సంఘటన జరగడంతో లక్ష్మీ కన్నీరు మున్నీరు అవుతంది. తనకు న్యాయం చేయాలంటూ లక్ష్మీ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



దాచేపల్లి : నిరుపేద ముస్లింలు నిత్యవసర సరుకులను ఆదివారం పంపిణీ చేశారు. సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో దాచేపల్లిలోని నూర్ మసీదేలో 650 మంది నిరుపేద ముస్లింలకు బియ్యం, పచ్చిపప్పు, చింతపండు, వంట నూనె, పంచదార, కారం, పసుపు, డాల్డ తదితర వస్తువులను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సూపర్‌వైజర్ షేక్ వసీం అక్రమ్, నూర్ మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్, షేక్ సైదావలి, షేక్ డాక్టర్ సాబ్, షేక్ హాజీ బాజీ, షేక్ జమాల్‌సైదా పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమమే జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకమై సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించాలన్నారు. సీఎం జగన్ ధైర్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిగా అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్‌కు అపూర్వ స్పందన వస్తున్నట్లు ఇది ఒక సంచలనం అని తెలిపారు. గృహ సారథులు జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మన ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పలు సంక్షేమ పథకాల వల్ల ఎంత లబ్ధి చేకూరిందో వివరించి స్టిక్కర్లను అంటించాలన్నారు. ఎంతో కీలకమైన గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చాడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మరెడ్డి, సత్రశాల దేవస్థానం చైర్మన్ బొద్దూరి బ్రహ్మరెడ్డి, దుర్గి మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వర రెడ్డి, పాతపాటి పిచ్చిరెడ్డి, ఇగుటూరి మల్లారెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



రెంటచింతలలో జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం

ప్రజలకు భరోసా కల్పించడానికే పల్లెనిద్ర

గురజాల : ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంచి వారికి భరోసా కల్పించడానికే పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఐ కె ప్రభాకర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నగర పంచాయతీలోని జంగమహేశ్వరపురంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారించే దిశగా చర్యలు చేపట్టారు. ప్రజలతో పోలీసులు ఒక ఫ్రెండ్లీగా మెలగాలనే అకాంక్షతో ఈ కార్యక్రమానికి కార్యరూపం దాల్చడం జరిగిందన్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌లకు రావాలంటే ప్రజలు భయపడేవారని కానీ నేడు ఆ పరిస్థితి భిన్నంగా మారిందన్నారు. ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి వారి సమస్యలను విన్నవించుకొవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అశోక్, బి ఆనంత కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నేతలు

జగనన్నే మా భవిష్యత్

దాచేపల్లి : మండల వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బత్తుల లింగారెడ్డి, సర్పంచ్‌లు కూసం నాగిరెడ్డి, వినుకొండ కోటేశ్వరరావు, బొడ్డు నరసింహరావు, అనుముల అంజిరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

గురజాల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కె బిఎస్ ప్రగతి కోటేశ్వరరావు అన్నారు. నగర పంచాయతీలోని జీబీసీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్–మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం చూసి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలన్నారు. ప్రతి ఇంటికి మేలు చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల–దాచేపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య, కౌన్సిలర్ కత్తి రమాదేవి రవి,కర్రా గిరిబాబు, జూలియస్, పవన్, సందీప్, కోటిలింగం , కోటేశ్వరరావు , విజయ్ తదితరులున్నారు.



జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

దుర్గిలో..

దుర్గి: మూడవ రోజు ఆదివారం దుర్గితో పాటు పలు గ్రామాల్లో జగనన్న మా భవిష్యత్ నువే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి అనుమతితో జగనన్న స్టిక్కర్‌ను అంటించి వారి మొబైల్ నుంచి మిస్డ్ కాల్‌ను చేయించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, శెట్టిపల్లి యలమంద, యకటీల బుచ్చిబాబు, ఎంపీటిసి కటకం గోపాల్, కటకం చిన వెంకటయ్య, సర్పంచ్ చాట్ల శాంత రమేష్, కపలవాయి శ్రీనివాసరావు, తోటకూర వెంకటేశ్వర్లు, యల్లయ్య, బాజీబాబు, కటకం గోపాల్, శెట్టిపల్లి కోటేశ్వరరావు, యకటీల శ్రీను, బత్తుల శ్రీను, తోట మూర్తి, పగడాల గోపాల్, చలవాది సత్యనారాయణ, గూడా రామకృష్ణ, ముటుకూరు కార్యక్రమంలో సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసి పసుపులేటి వెంకట్రామయ్య, కొల్లి హనుమయ్య, కూరబోయన రవి, రామిశెట్టి బాబురావు, కేసంశెట్టి పెద్ద అంజయ్య, జాస్తి రామ్మూర్తి పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు.

జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం

మాచర్ల: పల్నాడు జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ప్రతి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో ఇంటింటికీ తిరిగి విజయవంతం చేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు కృషి చేయాలన్నారు.

కొనసాగుతున్న జగనన్నే మా భవిష్యత్..

కారెంపూడి: జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మండలంలో మూడవ రోజు ఆదివారం సాయంత్రం కొనసాగింది. ప్రజలు అభిమానం చూపుతూ సచివాలయాల కన్వీనర్లు అందించిన మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు ఇంటి గుమ్మాలు, గోడలపై అంటించుకుంటున్నారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇప్పటి వరకు అందించిన సంక్షేమంపై వారి స్పందనను తెలుసుకుని సంతోషం వ్యక్తం చేసిన వారు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను స్వీకరించి తమ ఇంటి తలుపులకు అంటించుకున్నారు. చినగార్లపాడులో రెండు రోజులుగా 150 ఇళ్లు తిరిగామని, ఆదివారం మరో వంద గృహాలకు వెళ్లనున్నట్లు గ్రామ సర్పంచ్ బద్ధూరి బుజ్జి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముస్లిం, యాదవుల బజారులో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారని, అలాగే సంక్షేమ పథకాలు అందడంలో ఇబ్బందులున్నాయని ఒకరిద్దరు చెప్పిన వివరాలు నమోదు చేసుకున్నామని తెలిపారు. సచివాలయాల కన్వీనర్లు అన్నపరెడ్డి పుల్లారెడ్డి, కడియం అరుణ, వలంటీర్లు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఒప్పిచర్ల గ్రామంలో కూడా కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పంగులూరి చినవెంకటనర్సయ్య, సర్పంచ్ ఇరికెదిండ్ల లాజర్, మాజీ సర్పంచ్ రామదేని అంజయ్య, మాజీ ఎంపీటీసీ ఓగూరి రామయ్య, పంగులూరి బుచ్చెయ్య గ్రామ పార్టీ నాయకుల సూచనల మేరకు మా నమ్మకం నువ్వే జగన్ టీమ్‌లు గడప గడపలో మూడవ రోజు పర్యటిస్తున్నాయి. పేటసన్నెగండ్ల గ్రామంలో సోమవారం నుంచి కార్యక్రమం ప్రారంభిస్తామని ఆ గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, గాడిపర్తి పూర్ణయ్య, ఉన్నం ఆదిశేషగిరిరావు తదితరులు తెలిపారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మాజీ ఎంపీపీ చినవెంకటనర్సయ్య, వలంటీర్లు

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాసు



దాచేపల్లి : ముస్లిం, మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురం 11వ వార్డు వైఎస్సార్ సీపీ నేత షేక్ సైదా ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాసు పాల్గొన్నారు. తొలుత అబుబకర్ మసీదులో మౌలానా ఎండీ హుస్సేన్ పర్యవేక్షణలో ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కాసు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ముస్లింకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి తన పక్కనే కుర్చోబెట్టుకుంటున్నానని, ముస్లిం మైనార్టీలు తన సొంత కుటుంబ సభ్యుల్లాగా భావిస్తున్నాని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కాసు వెంట నగర పంచాయతీ చైర్మన్ మునగా సుబ్బమ్మ సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ నాగుబండి గురువులు, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ , మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, నాయకులు కొలా జంపాలరెడ్డి, షేక్ జానీభాషా, షేక్ భాషా, షేక్ మౌలాలీ, షేక్ బాలేషా తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మాచవరం: మండలంలోని పిన్నెల్లి గ్రామంలో రంజాన్ మాస ఉపవాస దీక్షలను పురస్కరించుకుని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముస్లింలకు ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా నూరానియా మస్జిద్ మార్కస్ నందు ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు ఉన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యమని, దీక్ష చేసేందుకు దేవుడు మంచి శక్తిని ప్రసాదించాలని అల్లాను వేడుకున్నారు.

అమ్మ వికలాంగుల ఆశ్రమానికి విరాళం

మండలంలోని పిన్నెల్లి గ్రామంలోని అమ్మ వికలాంగుల ఆశ్రమానికి చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు తరుపున ఆశ్రమ మరమత్తుల నిమిత్తం రూ.20 వేలు నగదును అందించారు. ఆశ్రమ నిర్వాహకురాలు మస్తాన్‌బి సేవలను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రావిపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు ఆహ్వానం

పిడుగురాళ్ల: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్ ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

భక్తిశ్రద్ధలతో క్రీస్తు పునరుత్థారణ మహోత్సవం



కానుకమాత చర్చివరణలో యేసుక్రీస్తు పునరుద్దారణ ప్రదర్శన చేస్తున్న భక్తుడు



సాగర్‌మాత దేవాలయంలో భక్తులకు సందేశం ఇస్తున్న విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్



అన్నదానం చేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: స్థానిక కానుకమాత చర్చి ఆవరణలో శనివారం అర్ధరాత్రిఏసుక్రీస్తు పునరుద్దారణ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక సమష్టి దివ్యపూజాబలిలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలను జరుపుకున్నారు. విచారణ గురువులు రె.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి ఆధ్వర్యంలో నల్లపాడు విచారణ గురువులు రె.ఫాదర్ పోతిరెడ్డి అంతోనిస్వామి ఈస్టర్ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఏసుక్రీస్తు మరణించిన 3వ రోజు సజీవుడైనారన్నారని దీనిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈస్టర్ పర్వదినాన్ని ప్రపంచ కథోలిక సంఘం ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. యేసుక్రీస్తు పునరుద్దారణను గుర్తుచేస్తు భక్తులకు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన దృశ్యరూపం విశేషంగా ఆకట్టుకుంది. భారీగా బాణ సంచాకాల్చగా అదేసమయంలో పూజబలిలో పాల్గొన్న భక్తులు కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తు పునరుత్థారణను ఘనంగా స్వాగతించారు. అనంతరం ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సమష్టి దివ్యపూజాబలిలో సహాయక గురువులు పి.స్లీవారెడ్డి, బ్రదర్లు అనీల్, గోపు ఇంద్రకుమార్ రెడ్డి, మల్లెల కిరణ్, మఠకన్యలు, చర్చి పెద్దలు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సాగర్‌మాత దేవాలయంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

విజయపురిసౌత్: ఈస్టర్ వేడుకలు స్థానిక సాగర్ మాత దేవాలయంలో ఘనంగా జరిగాయి. శనివారం రాత్రి నుంచే ఆలయంలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో భక్తులు క్రొవ్వత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఆ తరువాత క్రీస్తు నేడు లేచెను అని నినాదాలు చేశారు. అనంతరం భక్తులు ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యబలిపూజా కార్యక్రమంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చెడుమార్గాన్ని వీడి మంచి మార్గంలో నడవాలన్నారు. అశాంతిని వీడి శాంతి మార్గంలో, ద్వేషాన్ని వీడి తోటివారితో ప్రేమతో మెలగాలని సూచించారు. 2వేల సంవత్సరాల క్రితం శిలువ వేయబడి చనిపోయిన ఏసుక్రీస్తు మూడో రోజు ఆదివారం పునరుత్తానుడైనట్లు ఉద్బోధించారు. ఈ పునరుత్తానుడైన క్రీస్తును స్మరించుకోవటమే ఈస్టర్‌పండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ వేడుకల్లో ఆలయ పెద్దలు డి ఇన్నారెడ్డి, ఎం మరియదాసు, జెక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌర్రాజు, శౌరిబాబు, కట్టా రాజు, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మరణాన్ని జయించిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు

రెంటచింతల: మరణాన్ని జయించిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు ఒక్కరేనని.. మానవాళి పాపాలకు తనను తాను శిలువ మరణం ద్వారా ప్రాణత్యాగం చేసి పునరుత్తానం పొందారని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా దుర్గి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి షాపులో ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చాడేశ్వరి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గి మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెన్నా వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షులు పశర్లపాడు బ్రహ్మరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ ప్రార్థనలు

దాచేపల్లి : ఈస్టర్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆదివారం మండల వ్యాప్తంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు సిలువ మరణంపొంది పునఃద్ధారుడై తిరిగి లేచిన సందర్భంను పురష్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చర్చిల్లో నిర్వహించారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులు తెల్లవారు జామునే సమాదుల వద్దకు చేరుకుని ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు చేపట్టారు.

ఘనంగా ఈస్టర్ పండుగ

మాచర్ల: పట్టణంలోని ఆయా చర్చిల్లో ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని 72 చర్చిల్లో ఆయా చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేసిన క్రైస్తవులు ఈస్టర్ పండుగను జరుపుకున్నారు.

పునరుత్థానం చెందిన దైవ కుమారుడు ఏసుక్రీస్తువు

రెంటచింతల: ప్రపంచ మానావళిని పాపముల నుంచి రక్షించుటకై రక్తం చింతించి శిలువమరణం పొందిన యహోవాదేవుని కుమారుడైన ఏసుక్రీస్తు మూడవరోజు సజీవుడై పునరుత్తానం చెందడాన్ని కతోలికులు ఈస్టర్ వేడుకలను జరుపుకుంటారని గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. స్థానిక కానుకమాత చర్చిలో ఆదివారం ఏసుక్రీస్తు పునరుద్దారణ మహోత్సవంను పురస్కరించుకుని విచారణ గురువులు రె.ఫాదర్ ఏరువ లూర్ధుమర్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమిష్టి దివ్యపూజాబలిలో ఆయన భక్తులు ఉద్దేసించి మాట్లాడారు. ఆదివారం ఉదయం ఫాదర్లు , బ్రదర్లు, డీకన్లు గ్రామంలోని ప్రతి కథోలికులకు సంబంధించిన గృహాలను, షాపులను సందర్శించి ఆశీర్వాధించిన తీర్థజలంతో అభిషేకించి కుటుంబ ప్రార్ధనలను నిర్వహించారు.



దివ్యపూజాబలిని సమర్పిస్తున్న గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య, ఫాదర్లు

సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గడప తడదాం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి గడప తడదామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ నువ్వే జగన్ 4వ రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే : 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే నేరుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీకు ఫోన్ చేస్తారని ఆయన తెలియజేశారు. నియోజకవర్గం పులివేందులకు పోటీగా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి త్వరలోనే మంచినీటిని అందించబోతున్నామని ఆయన తెలియజేశారు. బైపాస్ రోడ్డును పూర్తి చేసి పిడుగురాళ్లకు సమస్యగా మారిని ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ప్రతి ఇంటికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్యులు త్వరలోనే అందుబాటులోకి వస్తారని, రోగంతో బాధపడేవారి సంఖ్య తగ్గించాలనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. అంతేకాకుండా పిడుగురాళ్ల పట్టణంలో మూడు అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేశామని, అదేవిధంగా ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారందరికి ఇళ్ల పట్టాలు అందించామని, శివారు కాలనీల్లో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారందరికి పట్టాలు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో అడిగినా పట్టించుకోలేదని తమను అడిగిన వెంటనే వారికి పట్టాలు మంజూరు చేశామని ఆయన తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం హాయంలో జన్మభూమి కమిటీలు వారికి నచ్చిన వారికి ఇచ్చుకున్నారని, కానీ అర్హతే ప్రమాణికంగా వైఎస్సార్‌సీపీ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిందన్నారు. పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్ పాల్గొన్నారు.



మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెలే కాసు మహేష్‌రెడ్డి

20 లోపు దరఖాస్తు చేసుకోవాలి

విజయపురిసౌత్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే 2023–24 కి పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళా శాలల్లో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆదివారం తెలిపారు. 5వ తరగతి అలాగే 6,7,8 తరగతుల్లో ఖాళీలకు మే 20వ తేదీన ఆయా జిల్లా కేంద్రాల్లో ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. జూనియర్, డి గ్రీ కళాశాలల్లో ప్రవేశానికి కూ డా అదే రోజు పరీక్ష నిర్వహించబడుతుందన్నారు.